ఎట్టకేలకు ట్రిబ్యునల్

> మొదటిపేజీ తరువాయి...

తప్పలేదు. అంతర్‌రాష్ట్ర జల వివాదాల చట్టం 1956 సెక్షన్ 3 ప్రకారం జలాలను పునఃపంపిణీ చేసేలా ప్రస్తుతం విచారణ కొనసాగిస్తున్న ట్రిబ్యునల్ 2కు టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీఓఆర్) ఇస్తూ కేంద్ర క్యాబినెట్ బుధవారం నిర్ణయం తీసుకొన్నది. దీంతో కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయమైన వాటా దక్కే అవకాశం ఉన్నది. ఈ పరిణామంపై యావత్ తెలంగాణ సమాజం, ఇంజినీర్లలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సీఎం కేసీఆర్ కృషిపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

తొమ్మిదిన్నరేండ్లుగా తెలంగాణ పోరాటం

ఏపీ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89 ప్రకారం కృష్ణా, గోదావరి జలాలను ప్రాజెక్టులవారీగా పంపిణీ చేయాలని మాత్రమే అప్పటికే ఉన్న బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు నాటి కేంద్రం రిఫర్ చేసింది. అలా చేస్తే తెలంగాణకు ఒరిగేదేమీ ఉండబోదని, ఉద్యమంలో ప్రతిధ్వనించిన న్యాయమైన నీళ్ల వాటా ఆకాంక్ష నెరవేరదని తెలంగాణ సమాజం ఆదినుంచీ వాదిస్తున్నది. పరీవాహక ప్రాంతం ఆధారంగా నీటి వాటాలను తేల్చాలని డిమాండ్ చేస్తున్నది. రాష్ట్ర ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ కేంద్ర సర్కారు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. అంతర్‌రాష్ట్ర జలవివాదాల చట్టం 1956లో సెక్షన్ 3 ప్రకారం కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుచేసి నీటి వాటా తేల్చాలని 2014 జూలై14వ తేదీన వినతిపత్రం అందజేశారు. తెలంగాణ అభ్యర్థనకు అనుకూలంగా కేంద్ర న్యాయశాఖ సిఫారసు చేసినా మోదీ సర్కారు పట్టించుకోలేదు. దీంతో సీఎం కేసీఆర్ తన పోరాటాన్ని మరింత పెంచారు. కేంద్రానికి లేఖలు రాస్తూ ఒత్తిడి పెంచారు.

కాంగ్రెస్ విద్రోహం..

కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయమైన వాటా దక్కకుండా ఏపీ పునర్విభజన చట్టంలోనే కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసింది. చట్టంలో సెక్షన్ 89 ప్రకారం అప్పటికే ఆయా రాష్ట్రాలు వినియోగంలో ఉన్న నదీ జలాలను మాత్రమే ప్రాజెక్టుల వారీగా పంపిణీ చేయాలని నిర్దేశించింది. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు ఆ బాధ్యతను అప్పగించింది. ఈ విధానంలో తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతుందని సీఎం కేసీఆర్ అభ్యంతరం వ్యక్తంచేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక తెలంగాణపై వివక్షను చూపుతూ కొత్త ట్రిబ్యునల్ డిమాండ్‌ను ఉద్దేశపూర్వకంగానే పెడచెవిన పెట్టిందనే విమర్శలున్నాయి. అయితే, సెక్షన్ 89 ప్రకారం తెలంగాణ, ఏపీ మధ్య నీటి పంపకాలు చేసే అధికారం తమకు లేదని కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ 2 చైర్మన్ బ్రిజేశ్‌కుమార్ ఇటీవలే తేల్చిచెప్పారు. దీంతో కొత్త ట్రిబ్యునల్ వేయటం అనివార్యమైంది. కేసీఆర్ పోరాటం, ట్రిబ్యునల్ తీర్పుతో మోదీ సర్కారుకు మరింతకాలం తాత్సారం చేసే దారులు మూసుకుపోయాయి. బీజేపీ సర్కారు కావాలనే జాప్యం చేస్తున్నదని తెలంగాణ ప్రజల్లోకి బలంగా వెళ్లటం, రాజకీయంగా కూడా తీవ్ర విమర్శలు వస్తుండటంతో ఎట్టకేలకు అంతర్‌రాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టం 1956 సెక్షన్ 5 (1) కింద కొత్తగా టీవోఆర్‌ను జారీ చేసేందుకు కృష్ణా జల వివాద ట్రిబ్యునల్ – 2కు కేంద్ర మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. న్యాయశాఖ సలహా మేరకు కృష్ణా జలాల పునఃపంపిణీ అంశాన్ని తెలంగాణ, ఏపీకి మాత్రమే పరిమితం చేయాలని నిర్ణయించింది.

ఇది తెలంగాణ విజయం

కేంద్ర క్యాబినెట్ నిర్ణయంపై తెలంగాణ నీటిపారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ఈఎన్సీలు మురళీధర్, హరిరామ్, సీఎం ఓఎస్డీ శ్రీధర్‌రావ్‌దేశ్ పాండే, అంతర్‌రాష్ట్ర జల విభాగం అధికారులు కోటేశ్వర్‌రావు, సల్లా విజయ్‌కుమార్, తెలంగాణ ఇంజినీర్లు హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ పట్టుబట్టి సాధించిన విజయమని ప్రశంసించారు. అయితే ఇప్పటికే 9 ఏండ్లు జాప్యమైనందున ఒకటి లేదా రెండేండ్ల నిర్దిష్ట కాల పరిమితిని ట్రిబ్యునల్‌కు నివేదిస్తే తెలంగాణకు న్యాయం దక్కుతుందని అన్నారు.

ట్రిబ్యునల్‌కు కాలపరిమితి విధించాలి: తెలంగాణ విశ్రాంత ఇంజినీర్ల సంఘం

కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని తెలంగాణ విశ్రాంత ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడు శ్యాంప్రసాద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశం స్వాగతించారు. అయితే ట్రిబ్యునల్ టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో కచ్చితమైన కాల పరిమితి విధించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాలపరిమితి లేకుంటే ట్రిబ్యునల్ ఏర్పాటు లక్ష్యం నెరవేరదని తెలిపారు. ప్రస్తుతమున్న బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ –2 దాదాపు 10 ఏండ్లుగా విచారణ కొనసాగిస్తున్నా తుది తీర్పు ఇవ్వడానికి ఇంకా ఎంత సమయం పడుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని అన్నారు.

కృష్ణా జలాల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ పోరాట ఘట్టాలు..

15-05-2014: ప్రాజెక్టులవారీగా కృష్ణా జలాల నిర్దిష్ట కేటాయింపుకోసం, ఆపరేషన్ ప్రొటోకాల్ రూపకల్పనకు ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 89 నిబంధనతో ట్రిబ్యునల్ పదవీకాలాన్ని పొడిగిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల.

14-07-2014: అంతరాష్ట్ర జలవివాదాల చట్టం 1956లోని సెక్షన్ 3 ప్రకారం కృష్ణాజలాల పునఃపంపిణీ చేపట్టాలని కోరుతూ కేంద్రానికి సీఎం కేసీఆర్ విజ్ఞప్తి.

10-08-2015: సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్‌ను దాఖలు చేసిన తెలంగాణ ప్రభుత్వం.

21-09-2016: మొదటి అపెక్స్ కౌన్సిల్ సమావేశం.

ఆగస్ట్, 2018: సెక్షన్ 3 ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలని కేంద్ర జలవనరుల శాఖ మంత్రికి లేఖ రాసిన తెలంగాణ ప్రభుత్వం.

26-12-2018: సెక్షన్-3 ఫిర్యాదును తెలంగాణ, ఏపీకే పరిమితం చేసేలా ట్రిబ్యునల్‌కు రెఫర్ చేయాలని ప్రధానికి లేఖ రాసిన సీఎం కేసీఆర్.

06-10-2020: 2వ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ట్రిబ్యునల్ ఏర్పాటుకు పట్టుబట్టిన సీఎం కేసీఆర్. 'తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన కేసును ఉపసంహరించుకొంటే అంతరాష్ట్ర జలవివాదాల చట్టం సెక్షన్ 3 ప్రకారం ట్రిబ్యునల్ ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తాం' అని హామీ ఇచ్చిన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి.

15-07-2021: కృష్ణా, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుల అధికార పరిధిని తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్.

09-06-2021: కేంద్రమంత్రి విధించిన షరతుల మేరకు సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్‌ను ఉపసంహరించుకొంటూ ఇంటర్ లోక్యుటరీ అప్లికేషన్ (ఐఏ) దాఖలు చేసిన తెలంగాణ సర్కారు.

06-10-2021: సుప్రీంకోర్టు పిటిషన్‌ను ఉపసంహరించుకున్నట్టు పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ.

07-04-2022: సెక్షన్ 3 ప్రకారం ట్రిబ్యునల్‌కు రెఫర్ చేయాలని కేంద్ర జలశక్తిశాఖ మంత్రికి లేఖ రాసిన తెలంగాణ సర్కారు.

29.11.2022, 03.04.2023: కేంద్ర జలశక్తి శాఖకు మరోసారి లేఖ రాసిన తెలంగాణ ప్రభుత్వం.

10.07.2023: సెక్షన్ 3 ప్రకారం ట్రిబ్యునల్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్రానికి తెలంగాణ ఆర్థిక మంత్రి విజ్ఞప్తి.

20.09.2023: కృష్ణా జలాల పునఃపంపిణీ చేసే అధికారం ప్రస్తుత ట్రిబ్యునల్‌కు లేదన్న తెలంగాణ వాదనతో ఏకీభవిస్తూ బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఉత్తర్వులు.

22.09.2023: బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌ను ఉటంకిస్తూ ఇకనైనా సెక్షన్ 3 ప్రకారం కృష్ణా జలాల పంపిణీకి రెఫర్ చేయాలని కోరుతూ కేంద్ర జలశక్తిశాఖకు తెలంగాణ సర్కారు మరో లేఖ.

సీఎం కేసీఆర్ వల్లే సాధ్యమైంది



అంతరాష్ట్ర జలవివాదాల చట్టం ప్రకారం ట్రిబ్యునల్ ద్వారా కృష్ణా జలాల పునఃపంపిణీ చేసేందుకు కేంద్రం ఆమోదించడం తెలంగాణ సాధించిన అపూర్వ విజయం. ఇది సీఎం కేసీఆర్ అవిశ్రాంత పోరాటం ద్వారానే సాధ్యమైంది. పట్టువదలకుండా చేసిన కృషి ఫలితంగానే తెలంగాణకు కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా దక్కేందుకు మార్గం ఏర్పడింది. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు.

-వేణుగోపాలాచారి, ఐడీసీ చైర్మన్, టీపీసీ మాజీ సభ్యుడు

కేసీఆర్ పోరాట ఫలితమే ట్రిబ్యునల్

- రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ): నదీ జలాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరి దొంగలు పడ్డ ఆర్నెల్లకు కుక్కలు మొరిగినట్టు ఉందని రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కే వాసుదేవరెడ్డి విమర్శించారు. కృష్ణ, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని 10 ఏండ్లుగా సీఎం కేసీఆర్ చేస్తున్న పోరాట ఫలితంగానే కేంద్రం దిగొచ్చి కృష్ణా జలాల పునఃపంపిణీకి అంగీకరించిందని తెలిపారు. ఎన్నికల జిమ్మికే తప్ప తెలంగాణ ప్రజలపై బీజేపీకి చిత్తశుద్ధి లేదని, ఇన్ని రోజులు తెలంగాణ హక్కులను కేంద్రం కాలరాసిందని ధ్వజమెత్తారు. ట్రిబ్యునల్‌కు కాల పరిమితిని విధిస్తూ జలాల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సీలేరు ప్రాజెక్టు, ఏపీలో కలిపిన 7 మండలాలను తిరిగి తెలంగాణలో కలపాలని, పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పక్కా ఎన్నికల స్టంటే!

- పదేండ్లకు గుర్తుకొచ్చిన గిరిజన వర్సిటీ, పసుపు బోర్డు
- కృష్ణా జలాల్లో వాటా తేల్చేందుకు ఇన్నాళ్లకు ట్రిబ్యునల్ ఏర్పాటు
- కేంద్ర క్యాబినెట్ ఆమోదం

- విభజన చట్టంలో పేర్కొన్నట్టుగా గిరిజన యూనివర్సిటీ మంజూరు చేయాలి.. తెలంగాణ ఏర్పడిన మొదటి రోజు నుంచీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి చేస్తున్న విజ్ఞప్తి ఇది.
- రాష్ట్రంలో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలి... తొమ్మిదిన్నరేండ్లుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం, బీఆర్‌ఎస్ ఎంపీలు చేస్తున్న డిమాండ్ ఇది.
- కృష్ణా జలాల్లో మా వాటా తేల్చండి.. కేంద్రానికి సీఎం కేసీఆర్ లేఖల సారాంశం ఇది. ప్రధానిని పలుమార్లు కలిసి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ): తొమ్మిదిన్నరేండ్లుగా కేంద్ర ప్రభుత్వం విభజన చట్టాన్ని తుంగలో తొక్కింది. రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓట్ల వేట మొదలుపెట్టింది.పసుపుబోర్డు, గిరిజన యూనివర్సిటీ ప్రకటన, కృష్ణా జలాల్లో వాటాపై ట్రిబ్యునల్.. ఇలా వరుసగా ఒక్కో అంశాన్ని తేల్చుతున్నది. ఇది పక్కా ఎన్నికల స్టంటేనని స్పష్టం అవుతున్నది. బుధవారం సమావేశమైన కేంద్ర క్యాబినెట్ తెలంగాణలో జాతీయ పసుపుబోర్డు, ములుగులో సమ్మక్క–సారక్క కేంద్రీయ గిరిజన విద్యాలయం ఏర్పాటుకు ఆమోదం తెలపడంతోపాటు కృష్ణాజలాల వివాదాన్ని పరిష్కరించాలని నిర్ణయించింది.

12సార్లు ఉత్త చేతులే

తెలంగాణ ఏర్పడిన తర్వాత ప్రధాని మోదీ ఇప్పటివరకు 14 సార్లు తెలంగాణలో పర్యటించారు. మొదటిసారి 2016లో మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించడానికి వచ్చారు. ఈ సందర్భంగా బహిరంగ సభావేదికపై సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి ఒక జాతీయ హోదా కలిగిన ప్రాజెక్టు మంజూరు చేయాలని, విభజన హామీలు నెరవేర్చాలని, ఐటీఐఆర్ పనులు ప్రారంభించాలని, ఎయిమ్స్, ఐఐఎం వంటి సంస్థలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అప్పుడు 'అలాగే' అన్నట్టుగా నవ్వుతూ తలూపిన ప్రధాని అందులో ఒక్కటి కూడా నెరవేర్చలేదు.

మోదీ ఓట్ల వేట

తెలంగాణ ఏర్పడిన తరువాత ఇప్పటివరకు రాష్ట్రంలో దాదాపు 14సార్లు మోదీ పర్యటిస్తే.. 12సార్లు తెలంగాణకు మొండిచేయి చూపించారు. హామీలు నెరవేర్చాలంటూ ప్రభుత్వం, ప్రజలు నిలదీసినా, పోస్టర్లు వేసినా, ఫ్లెక్సీలు కట్టినా పట్టించుకున్న పాపాన పోలేదు. ఓవైపు ప్రజలు తమ హక్కుల కోసం ఉద్ధృతంగా పోరాటం చేస్తుండడం, మరోవైపు సీఎం కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఒత్తిడి తెస్తుండడంతో హామీలు నెరవేర్చక తప్పని పరిస్థితి ఏర్పడింది. అసెంబ్లీ ఎన్నికలకు కూడా సమయం దగ్గరపడడంతో మోదీ తనకు అలవాటైన 'ఓట్ల వేట' మొదలు పెట్టారు. బీజేపీ ప్రభుత్వం ఏదో కొత్తగా ఇచ్చినట్టు గిరిజన వర్సిటీ, పసుపు బోర్డు, కృష్ణా జలాల్లో వాటాపై హామీలు గుప్పించారు. దీనిని బట్టి ఇది పక్కాగా ఎన్నికల స్టంటేనని తెలంగాణ ప్రజలకు అర్థమైంది.

ఆర్టీసీ ఉద్యోగులకు 4.8%తో మరో డీఏ

పెండింగ్‌లో ఉన్న అన్ని డీఏలు మంజూరు

హైదరాబాద్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ): టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులకు ఈ ఏడాది జూలై నుంచి ఇవ్వాల్సిన 4.8 శాతం డీఏ (కరువు భత్యం)ను మంజూరు చేయాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. అక్టోబర్ నెల వేతనంతో కలిపి ఈ డీఏను చెల్లించనున్నట్ట సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడించారు. దీంతో పెండింగ్‌లో ఉన్న మొత్తం 9 డీఏలను మంజూరు చేసినట్టయిందని తెలిపారు. టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులు కష్టపడి పనిచేస్తున్నారని, ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలందిస్తూ వారిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నారని చెప్పారు.

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనాల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
NIT No. SE/R&B/ADB/6/2023-24, తేది: 27-09-2023. **పని పేరు:** తెలంగాణ, ఆదిలాబాద్ వద్ద ప్రస్తుతమున్న జిల్లా కోర్టు భవనంపై మొదటి అంతస్తు నిర్మాణం (3వ పిలుపు). ECV సుమారు విలువ: రూ. 272.28 లక్షలు. టెండరుదారులు టెండరు షెడ్యూళ్లను 03-10-2023న సా. 4.00గం. నుండి www.eprocurement.gov.in వద్ద డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. చివరి తేది: 10-10-2023న సా. 4.00గం.వరకు.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, (R&B) సర్కిల్ ఆదిలాబాద్
DIPR RO.No. 1966-DP/CL/ADVT/1/2023-24, Dt: 04-10-2023

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనాల శాఖ
క్ర.సం.1, NIT No. Tender Notice No. PA to EE/28/2023-24, తేది: 26-09-2023. **పని పేరు:** నల్లగొండ జిల్లాలో త్రిపురారం మండలం, బొర్రాయిపాలెం G.P. లిమిట్స్‌లో 0/0. నుండి 0/1 వరకు CC రోడ్ నిర్మాణం (SDF ఫండ్స్ క్రింద). సుమారు ECV: రూ. 8.56 లక్షలు. చివరి తేది/సమయం: 07-10-2023న మ. 3.30గం.వరకు. బిడ్డర్లు టెండరు షెడ్యూళ్లను ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. తదుపరి వివరాలను www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, (R&B) జిల్లా కార్యాలయం, నల్లగొండ
DIPR RO.No. 1969-DP/CL/ADVT/1/2023-24, Dt: 04-10-2023

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనాల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్
e-NIT No.15/RDF/CE (R&B), RR/2023-24, తేది: 04-10-2023. RDF స్కీమ్ క్రింద మంజూరు చేయబడిన సిద్దిపేటలో (01) పని. నల్లగొండలో (01) పని మరియు నిజామాబాద్‌లో (04) పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంపై టెండర్లు కోరబడుతున్నవి. మొత్తం ECV: రూ. 5145 లక్షలు. టెండరుదారులు/బిడ్డర్లు టెండరు షెడ్యూళ్లను https:// tender.telangana.gov.in/ వద్ద 05-10-2023న మ.3.00గం. నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. చివరి తేది 12-10-2023న మ. 3.30గం.వరకు.
సం/- చీఫ్ ఇంజినీర్ (R&B), రూరల్ రోడ్స్, హైదరాబాద్ తరపున
DIPR RO.No. 1986-DP/CL/ADVT/1/2023-24, Dt: 04-10-2023

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీర్ కార్యాలయం, PIU డివిజన్, మహబూబ్‌నగర్ జిల్లా.
టెండరు ప్రకటన
Lr. No. TO/109 to 143 MBNR/2023-24, తేది: 03-10-2023. **పనుల సంఖ్య (35), పనుల పేరు:** మహబూబ్‌నగర్ జిల్లాలో జడ్చర్ల మండలం (23), హన్వాడ మండలం (02), రాజాపూర్ మండలం (05), నవాబ్‌పేట మండలం (02), కోయిల్‌కొండ మండలం (01) మరియు మహబూబ్‌నగర్ మండలం (02) పనులు. **మొత్తం ECV: రూ. 334.00 లక్షలు.** టెండరు ప్రకటన ప్రారంభ తేది: 09-10-2023, ముగింపు తేది: 11-10-2023.
సం/- జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీర్, PIU డివిజన్, మహబూబ్‌నగర్ జిల్లా.
DIPR RO.No. 1971-DP/CL/ADVT/1/2023-24, Dt: 04-10-2023

మున్సిపాలిటీ–సత్తుపల్లి
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
1) NIT No. E/SPL/122/2023, తేది: 04-10-2023. **2) పనుల సంఖ్య:** 25. **3) పని మొత్తం విలువ: రూ. 786.00 లక్షలు. 4) బిడ్ డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది & సమయం:** 04–10–2023న ఉ॥ 10.30 గం. **5) బిడ్ డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ ముగింపు తేది & సమయం:** 11–10–2023న ఉ॥ 10.30 గం. ఫోన్ నెం. 8008801220, 9030613631. తదుపరి వివరాలను ఇ–ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ వద్ద **www.eprocurement.telangana.gov.in**లో చూడవచ్చును.
DIPR RO.No. 7640-PP/CL/ADVT/1/2023-24, Dt: 04-10-2023 సం/- **కమిషనర్, సత్తుపల్లి మున్సిపాలిటీ.**

వరంగల్ మహానగర పాలక సంస్థ
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
ఎమర్జెన్సీ టెండరు ప్రకటన నెం. EE/Circle-I/GWMC/CTN/20/e-procurement/2023-24, తేది: 03-10-2023. **పనుల సారాంశం:** 02 నెం.ల సివిల్ పనులు. **రూ. 45.00 లక్షలు. ఆన్‌లైన్ బిడ్ల దాఖలుకు కొరకు చివరి తేది/సమయం:** 06–10–2023న సా॥ 4.00 గం.వరకు. **బిడ్లు తెరచుట:** 06–10–2023న సా॥ 4.30 గం. **సంప్రదించు వివరాలు:** E.E., సర్కిల్–I, GWMC, పిన్: 506 002. తదుపరి వివరాలను 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్: **www.tender.telangana.gov.in**లో చూడగలరు. 05–10–2023న ఉ॥ 10.30 గంటల నుండి పనుల డౌన్‌లోడింగ్ ప్రారంభమవుతుంది.
DIPR RO.No. 7662-PP/CL/ADVT/1/2023-24, Dt: 04-10-2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, వరంగల్ మహానగర పాలక సంస్థ.

తెలంగాణ ప్రభుత్వం - ఇరిగేషన్ & CAD శాఖ
సూపరింటెండింగ్ ఇంజినీర్ కార్యాలయం, I&CADD., ఇరిగేషన్ సర్కిల్, K.C. కాలనీ, వరంగల్-506015
టెండరు ప్రకటన నెం. 08/2023-24, (1వ పిలుపు) ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 03-10-2023
పని పేరు: I & CADD–మైనర్ ఇరిగేషన్–వరంగల్ జిల్లా, పర్వతగిరి (మం.), కల్లెడ (గ్రా), రోళ్ళబండ దగ్గర ఆకేరు నదిపై చెక్‌డ్యామ్ నిర్మాణం–**అంచనా వ్యయం విలువ: రూ. 569.15 లక్షలు. టెండరు డాక్యుమెంట్ల లభ్యత:** 05–10–2023న ఉ. 11.00 గం. నుండి. మరిన్ని వివరాలు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ కొరకు **https://tender.telangana.gov.in** దర్శించగలరు. ఆఫీస్ ఇ-మెయిల్ ID: seic.wgl@gmail.com, సంప్రదించు నెం(లు): 9704678266 (SE, IC, WGL), 9701578925 (AEE, IC, WGL).
సం/- **సూపరింటెండింగ్ ఇంజినీర్, I&CADD.,ఇరిగేషన్ సర్కిల్, K.C. కాలనీ, వరంగల్**
DIPR RO.No. 7653-PP/CL/ADVT/1/2023-24, Dt: 04-10-2023

వరంగల్ మహానగర పాలక సంస్థ
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
ఎమర్జెన్సీ టెండరు ప్రకటన నెం. EE/Circle-I/GWMC/CTN/21/e-procurement/2023-24, తేది: 04-10-2023. **పనుల సారాంశం:** 01 నెం. సివిల్ పని. **రూ. 35.00 లక్షలు. ఆన్‌లైన్ బిడ్ల దాఖలుకు కొరకు చివరి తేది/సమయం:** 06–10–2023న సా॥ 4.00 గం.వరకు. **బిడ్లు తెరచుట:** 06–10–2023న సా॥ 4.30 గం. **సంప్రదించు వివరాలు:** E.E., సర్కిల్–I, GWMC, పిన్: 506 002. తదుపరి వివరాలను 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్: **www.tender.telangana.gov.in**లో చూడగలరు. 05–10–2023న ఉ॥ 10.30 గంటల నుండి పనుల డౌన్‌లోడింగ్ ప్రారంభమవుతుంది.
DIPR RO.No. 7663-PP/CL/ADVT/1/2023-24, Dt: 04-10-2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, వరంగల్ మహానగర పాలక సంస్థ.

3,17,14,832

ఇదీ రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య

> మొదటిపేజీ తరువాయి...

ఉండగా, దివ్యాంగులు 5,06,493 మంది ఉన్నారు. లింగ నిష్పత్తి గతంలో 992 ఉండగా ప్రస్తుత జాబితాతో 998కి చేరింది. 18, 19 ఏండ్ల వయసున్న వారి లింగ నిష్పత్తి 707 నుంచి 743కు పెరిగింది. ఓటరు జాబితా ప్రక్షాళన చేసేందుకు రెండేండ్లపాటు తీవ్రంగా శ్రమించామని, ప్రక్షాళనలో 14,24,694 సవరణలు జరిగాయని వెల్లడించారు. 4,15,824 మంది ఓటర్లు తమ చిరునామాలు మార్చుకున్నారని, 3,94,968 మంది ఒకే అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక పోలింగ్ స్టేషన్ నుంచి మరో పోలింగ్ స్టేషన్‌కు, 64,661మంది ఒక నియోజకవర్గం నుంచి మరొక నియోజకవర్గానికి మారారని తెలిపారు. ఓటర్ల జాబితాలో శేరిలింగంపల్లి అత్యధిక ఓటర్లు కలిగిన నియోజకవర్గంగా నిలిచింది. ఈ నియోజకవర్గంలో 6.98 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. అతి తక్కువ ఓటర్లు ఉన్న నియోజకవర్గం భద్రాచలం. ఇక్కడ ఓటర్ల సంఖ్య 1,46,016.

నామినేషన్ దాఖలుకు 10 రోజుల ముందు వరకు

ఓట్ల నమోదు కోసం అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌కు 10 రోజుల ముందు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సీఈవో వికాస్‌రాజ్ స్పష్టం చేశారు. అక్టోబర్ 1 నాటికి 18 ఏండ్లు నిండిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. https://voters.eci.gov.in/ వెబ్‌సైట్, బీఎల్‌వోల ద్వారా, ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు.

తగ్గిన అంతరం

2018తో పోల్చితే ప్రస్తుతం పురుష, స్త్రీ ఓటర్ల మధ్య అంతరం గణనీయంగా తగ్గింది. 2018లో పురుష ఓటర్లు 1,41,56,182 మంది ఉండగా, స్త్రీలు 1,39,05,811 మంది ఉన్నారు. ఇద్దరి మధ్య 2,50,371 ఓటర్ల అంతరం ఉండగా, తాజా జాబితా ప్రకారం అంతరం 28,184 మాత్రమే.

- సాధారణంగా ఐదేండ్ల తర్వాత జనాభా పెరిగి, ఓటర్ల సంఖ్య పెరగడం సహజం. కానీ రాష్ట్రంలో ట్రాన్స్‌జెండర్ ఓటర్ల సంఖ్య ఐదేండ్లలో తగ్గింది. 2018లో 2,691 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉండగా, ఆ సంఖ్య 2,557కు తగ్గింది.



నిమిషానికొక్కరు

రాష్ట్రంలో గత ఐదేండ్లలో సగటున నిమిషానికి ఒక కొత్త ఓటరు నమోదయ్యారు. ఎన్నికల సంఘం 2018 నవంబర్ 25న విడుదల చేసిన తుది ఓటర్ల జాబితా ప్రకారం రాష్ట్రంలో 2,80,64,684 మంది ఓటర్లు ఉన్నారు. ప్రస్తుతం ఈ సంఖ్య 3,17,17,389కు పెరిగింది. అయితే ఐదేండ్లలో ట్రాన్స్‌జెండర్ ఓటర్ల సంఖ్య తగ్గడం గమనార్హం.

ఐదేండ్లలో పెరిగిన ఓటర్ల సంఖ్య	ఈ లెక్కన ప్రతి సంవత్సరం కొత్త ఓటర్లు
36,52,705	7,30,541
రోజుకు 2001 మంది, గంటకు 84 మంది ఓటర్లుగా మారారు.	నిమిషానికి సగటున 1.38 కొత్త ఓట్లు నమోదయ్యాయి.

రాష్ట్రంలో అత్యధిక ఓటర్లు ఉన్న నియోజకవర్గాలు

నియోజకవర్గం	మొత్తం ఓటర్లు
1. శేరిలింగంపల్లి	6,98,133
2. కుత్బుల్లాపూర్	6,69,361
3. మేడ్చల్	5,95,536
4. ఎల్బీనగర్	5,66,866
5. రాజేంద్రనగర్	5,52,455
6. మహేశ్వరం	5,17,316
7. ఉప్పల్	5,10,345
8. మల్కాజిగిరి	4,69,078
9. కూకట్‌పల్లి	4,47,575
10. పటాన్‌చెరు	3,81,018

అతి తక్కువ ఓటర్లు ఉన్న నియోజకవర్గాలు

నియోజకవర్గం	ఓటర్లు
1.భద్రాచలం	1,46,016
2.అశ్వరావుపేట	1,53,808
3.బెల్లంపల్లి	1,69,759
4.చెన్నూరు	1,84,250
5.వైరా	1,90,950
6.బాన్సువాడ	1,93,032
7.పినపాక	1,94,145
8.దుబ్బాక	1,94,722
9.జుక్కల్	1,98,035
10.ఆర్మూరు	2,06,468

ప్రధాని మోదీది 'గిరి'ఓట్ల ప్రేమ

- పదేండ్లకు గిరిజన వర్సిటీ గుర్తొచ్చిందా?
- కేంద్రంపై ఆదివాసీ, గిరిజనుల ఫైర్

హైదరాబాద్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ): ప్రధాని మోదీపై తెలంగాణ ఆదివాసీలు, గిరిజనులు మండిపడుతున్నారు. రాష్ట్ర విభజన హామీల్లో ఒకటైన గిరిజన వర్సిటీ ఏర్పాటు విషయంలో కేంద్రం తమపై కురిపించింది ఓట్ల ప్రేమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన వర్సిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పదేండ్ల నుంచి కాలికి బలపం కట్టుకొని తిరుగుతున్నా పట్టించుకోని మోదీ, ఎన్నికల ముందు ప్రేమ ఒలకబోస్తున్నారని ధ్వజమెత్తారు. ములుగు జిల్లా జాకారంలో రాష్ట్ర ప్రభుత్వం 335.04 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. జూన్ 30, 2016న కేంద్రానికి ప్రతిపాదనలు సమర్పించినప్పటి నుంచి మే 17, 2023 దాకా 27 సార్లు ప్రత్యుత్తరాలు జరిపింది. సీఎం కేసీఆర్ అనేక సందర్భాల్లో వర్సిటీ కోసం కేంద్రాన్ని డిమాండ్ చేశారు. స్వయంగా ప్రధాని మోదీని కలిసి విభజన హామీలను నెరవేర్చాలని కోరారు. బీఆర్‌ఎస్ ఎంపీలు పార్లమెంట్‌సాక్షిగా అనేక సందర్భాల్లో కేంద్రాన్ని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం 2015లో ములుగు జిల్లా బండారుపల్లిలో వర్సిటీ కోసం రెండు స్థలాలను ఎంపిక చేసి కేంద్రానికి నివేదించింది. ఈ స్థలాలు అనువైనవి కాదని కేంద్రం తిరస్కరిస్తే జూన్ 30, 2016లో మరో 4 అనువైన స్థలాలను ఎంపిక చేసి నివేదించింది. ఆ తర్వాత కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ వర్సిటీ స్థల ఎంపిక కోసం ఒక కమిటీని వేసింది. 2017, ఫిబ్రవరి 23న స్థల పరిశీలనకు కేంద్ర బృందం పర్యటించింది. కేంద్రం అంటీఅంటనట్టు ఉన్నా, రాష్ట్ర ప్రభుత్వం జనవరి 11, 2019న షెడ్యూల్డ్ ట్రైబ్స్ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి రూ.15 కోట్లు కేటాయించింది. 2019–20 బడ్జెట్‌లో డీపీఆర్ రూపకల్పనకు రూ.4 కోట్లు కేటాయించింది. జాకారంలోని యువశిక్షణా కేంద్రంను తాత్కాలిక ప్రాంగణంగా స్వీకరించాలని కేంద్రానికి నివేదించి, వైటీ సీ మరమ్మతులు, ఇతర సౌకర్యాల కోసం రూ. 3 కోట్లు కేటాయించింది.

ఎరుకలకు ఎంపవర్‌మెంట్ స్కీమ్

- రూ.60 కోట్లతో పందుల పెంపకానికి శ్రీకారం
- రూ.60 లక్షలతో ప్రతి మండలానికి ఓ యూనిట్
- యూనిట్‌లో 110 పందులు
- నేడు మెదక్ జిల్లాలో ప్రారంభించనున్న మంత్రులు హరీశ్‌రావు, సత్యవతి రాథోడ్

మెదక్, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ): ఉమ్మడి రాష్ట్రంలో పందుల పెంపకంపై నిషేధం విధించడంతో ఉపాధి లేక అల్లాడుతున్న ఎరుకల సమస్యలను సీఎం కేసీఆర్ గుర్తించారు. వారి సంక్షేమం కోసం తొలిసారి ఎంపవర్‌మెంట్ స్కీమ్‌ను ప్రవేశపెట్టారు. ఆ పథకానికి రూ.60 కోట్లు కేటాయించారు. నేడు మెదక్ జిల్లాలో ఈ పథకం ప్రారంభం కానున్నది. ఈ స్కీమ్ కింద ప్రతి మండలంలో ఒక సొసైటీని ఏర్పాటు చేస్తారు. ప్రతి యూనిట్‌కు రూ.60 లక్షల చొప్పున మంజూరు చేస్తారు. ఒక్కో యూనిట్‌లో 100 ఆడ పందులు, 10 మగ పందులను ఇస్తారు. వాటి పెంపకం కోసం 2 నుంచి 3 ఎకరాలు కేటాయిస్తారు.

కోళ్లు, మేకల పెంపకంలా ఉపాధి

పూర్వం పందులను సంప్రదాయ పద్ధతిలోనే పెంచేవారు. కానీ, ఇప్పుడు ఆ పద్ధతి మారింది. పందుల పెంపకానికి టెక్నాలజీ కూడా తోడైంది. దీంతో ఆదాయం పెరిగింది. కోళ్లు, మేకల తరహాలో పందుల పెంపకం ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నది. పందుల పెంపకానికి షెడ్లు, ఇతర పరికరాలకు పెట్టుబడి చాలా తక్కువ ఉంటుంది. పందుల నుంచి నికరంగా 60 నుంచి 85 శాతం మాంసం లభిస్తుంది.

కొమురెల్లి మల్లన్నకు ఐటీ నోటీసు

> మొదటిపేజీ తరువాయి...

ప్రధాని మోదీ మంగళవారం నిజామాబాద్‌లో ఆరోపణలు గుప్పించారు. ఈ మాటలు విన్న వారెవరైనా ప్రధాని మోదీకి, కమలనాథులకు హిందూ దేవాలయాలపై ఎంత ప్రేమో అనుకుంటారు. కానీ ప్రధాని వెళ్లిన మరుసటి రోజే తెలంగాణలోని పలు ప్రముఖ దేవాలకు ఆదాయపు పన్ను శాఖ నోటీసులు జారీచేసినట్టు తెలిసింది. కొమురవెల్లి మల్లన్న దేవాలయానికి రూ.8 కోట్ల ఇన్‌కం ట్యాక్స్ కట్టాలంటూ నోటీసులు వచ్చాయని ఆలయ అధికారులు తెలిపారు. సకాలంలో పన్ను కట్టనందున మరో రూ.3 కోట్ల జరిమానా కూడా కట్టాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారని తెలిపారు. కొమురవెల్లి మల్లన్నకే కాకుండా, బాసరలోని సరస్వతి ఆలయం, వేములవాడ రాజన్న సహా ఇంకా పలు దేవాలయాలకు ఇప్పటికే ఐటీ నోటీసులు వచ్చినట్టు చెప్తున్నారు. దీంతో ప్రధాని మోదీది, బీజేపీ నేతలందరిది ఆలయాలపై ప్రేమ అంతా నటనేనని.. కపట ప్రేమ అని నిరూపితమైంది. గుళ్లు, దేవాలయాలు, హిందుత్వం అంటూ మతం గురించి మాట్లాడే బీజేపీ ఒకవైపు ప్రేమ ఒలకబోస్తూనే మరో వైపు ఇలా నోటీసులు ఇవ్వడం కేంద్రంలోని ఒక్క బీజేపీ సర్కారుకే చెల్లింది. బీజేపీ తన చేతిలోని ఐటీ శాఖను ప్రత్యర్థి పార్టీలపై ఎక్కుపెట్టడానికే కాదు.. గుళ్లకు చెందిన ఆస్తులపై గురిపెట్టేందుకు కూడా ఉపయోగిస్తుందన్నది పచ్చినిజమని మరోసారి తేటతెల్లమైంది. వేల కోట్లు దోచుకొని.. పన్నులు ఎగ్గొట్టే వ్యాపారులను వదిలిపెట్టి ఆధ్యాత్మిక కేంద్రమైన మల్లన్న గుడికి పన్ను కట్టాలని నోటీసులు ఇవ్వడం మోదీ సర్కారుకే చెల్లిందని భక్తులు మండిపడుతున్నారు.

మల్లన్న గుడి 12 కోట్లు కట్టాలట...

కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయానికి ఐటీ శాఖ ఇచ్చిన నోటీసుల ప్రకారం 2016–17లో వచ్చిన ఆదాయంపై పన్ను కట్టాలని ఆదేశించారు. ఐటీ చట్టం 147 కింద రూ. 8,64,49,041 పన్ను చెల్లించాల్సి ఉన్నదని, దీన్ని సకాలంలో చెల్లించనందుకు ఐటీ చట్టంలోని సెక్షన్ 271 (1) సీ ప్రకారం రూ.3,49,71,341, ఐటీ చట్టంలోని సెక్షన్ 271(1) డీ ప్రకారం మరో రూ.20వేలు, ఐటీ చట్టం 271 (ఎఫ్) కింద మరో రూ.5 వేలు జరిమానాలుగా చెల్లించాలని, మొత్తంగా రూ.12 కోట్లకు పైగా సొమ్మును తక్షణం చెల్లించాలని హైదరాబాద్ సర్కిల్ ఆదాయ పన్ను శాఖ నోటీసులు ఇచ్చింది.

పన్ను.. ఆపై జరిమానా

భక్తులు సమర్పించే కానుకలతో వెల్లదీసే గుడికి రూ.8.64 కోట్ల పన్ను చెల్లించాలనడమే విడ్డూరమైతే.. ఆ పన్ను చెల్లించలేదంటూ మరో మూడున్నరకోట్లు జరిమానా విధించడం దారుణం. కోట్లకు కోట్లు పన్నులు ఎగ్గొట్టే వారిని వదిలిపెట్టే మోదీ సర్కారు.. దేవాలయంపై మాత్రం మూడున్నర కోట్ల జరిమానా కూడా విధించడం విస్తుగొలుపుతున్నదని భక్తులు వాపోతున్నారు. ఆదాయం వచ్చే ప్రతీ ఒక్కరు పన్నులు చెల్లించాల్సిందే. ఐటీ రిటర్నులు సమర్పించకపోతే ఐటీ శాఖ నోటీసులు ఇవ్వడం సాధారణయే. అయితే, ఆధ్యాత్మిక సంస్థల విషయంలో ఐటీ శాఖ వారికి మార్గదర్శనం చేయాలి. ఆధ్యాత్మిక సంస్థలు తమకు వచ్చే ఆదాయాన్ని లాభాపేక్ష లేకుండా ఖర్చు చేస్తాయి. లెక్కల విషయంలో ఏదైనా తేడాలుంటే ఐటీ శాఖ సరిచేయాలి. ఇలాంటి ధార్మిక సంస్థలపై జరిమానాలు విధించడంలో ఆచితూచి ఆలోచించాలి.

తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్
4వ అంతస్తు, స్ఫూర్తి భవన్, హైదరాబాద్ కలెక్టరేట్ కాంప్లెక్స్, లక్డికాపూల్, హైదరాబాద్-500004
ఇ-మెయిల్: ee-hyd-tspcb@telangana.gov.in
పర్యావరణ ప్రజాభిప్రాయ ప్రకటన
భారత ప్రభుత్వం, న్యూ ఢిల్లీ, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (MoEF & CC) యొక్క నోటిఫికేషన్ No. S.O.1533 (E) తేది, 14 సెప్టెంబర్, 2006 తో అనుగుణంగా మరియు దాని తదుపరి సర్క్యులర్లు 13.10.2006 & 26.10.2006 ప్రకారము ప్రతిపాదిత ప్రాజెక్ట్ M/s బి ఎస్ సి పి ఎల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, 5.15 హెక్టార్ల గని తవ్వకంలో బిల్డింగ్ స్టోన్ మరియు రోడ్ మెటల్ సేకరించేందు కోసం పర్యావరణ బహిరంగ విచారణను ప్రతిపాదించాము. క్వారీ లీజు ఎల్.ఒ.ఐ ను డైరెక్టర్ మైన్స్ & జియాలజీ తెలంగాణ ప్రభుత్వం వైడ్ నోటీస్ నెం. LOI/R/MBN/0016, dated 09.09.2022 న 20 సంవత్సరాల కోసం నోటీస్ జారీ చేశారు. ప్రతిపాదిత గని లీజు మోడంపల్లి గ్రామం, బాలానగర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం సర్వే నెంబర్ 137 లో బిల్డింగ్ స్టోన్ మరియు రోడ్ మెటల్ ఉత్పత్తి సామర్థ్యం 1,35,000 (టిపిఏ) కోసం ముందస్తు ఏర్పాటు చేయడానికి ముందస్తు పర్యావరణ అనుమతి పొందడంలో భాగంగా EIA నివేదికను తయారు చేయడానికి టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (TOR) లెటర్ నెం. SEIAA/ TS/ OL/ MBNR-82/2023 Dated 23.06.2023 (ఉల్లంఘన) న పొందారు. పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (MoE-FCC), భారత ప్రభుత్వం (GOI) పర్యావరణ (రక్షణ) చట్టం 1986 ప్రకారం ప్రజాభిప్రాయం ఉండాలని తేదీ 14 సెప్టెంబర్ 2006న S.O.1533 నోటిఫికేషన్ జారీ చేయబడినది. అందువల్ల పర్యావరణ ప్రజాభిప్రాయం ఉండాలని ప్రతిపాదించారు. ప్రాజెక్ట్ వారు అందించిన ప్రాజెక్ట్ కార్యకలాపాల వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

1	సంస్థ యొక్క చిరునామా	M/s. బి ఎస్ సి పి ఎల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, సర్వే నంబర్ 137, మోడంపల్లి గ్రామం, బాలానగర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం
2	ప్రాజెక్టు పేరు	M/s. బి ఎస్ సి పి ఎల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్: క్వారీ లీజు ఏరియా 5.15 హెక్టార్లు – బిల్డింగ్ స్టోన్ మరియు రోడ్ మెటల్
3	సర్వే సంఖ్యలతో ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క స్థానం	సర్వే నంబర్ 137, మోడంపల్లి గ్రామం, బాలానగర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం
4	చిరునామా & ఫోన్ నంబర్లతో సంప్రదించవలసిన అధీకృత వ్యక్తి పేరు	శ్రీ ఎన్ విజయకుమార్ # 6-2-913/914, 5వ అంతస్తు ప్రోగ్రెసివ్ టవర్స్, ఖైరతాబాద్ హైదరాబాద్ – 500004. ఫోన్ నెంబర్: 8179984242
5	పర్యావరణ సలహాదారు పేరు	అంపిల్ ఎన్విరాన్ ప్రై.లి. 2–22–144/ఎ, నవోదయ కాలనీ, ఉషాముళ్ళపూడి రోడ్, కూకట్‌పల్లి, హైదరాబాద్ – 500072. ఫోన్ నెంబర్: 7720003413
6	ప్రాజెక్టు యొక్క మూలధన వ్యయం (మొత్తం)	రూ.50.00 లక్షలు
7	కార్యాచరణ రేఖ మరియు సామర్థ్యం	M/s. బి ఎస్ సి పి ఎల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ వారు 5.15 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న గనిలో బిల్డింగ్ స్టోన్ మరియు రోడ్ మెటల్ ఉత్పత్తి సామర్థ్యం 1,35,000 టిపిఏ కోసం పూర్తిగా ఉపరితల సెమీ మెకనైజ్డ్ గని తవ్వకం
8	పర్యావరణ ప్రజాభిప్రాయం యొక్క తేదీ/సమయం/వేదిక	తేదీ: 04.11.2023. ఉదయం: 11.00 గంటలకు ప్రతిపాదిత క్వారీ లీజు ఏరియా ప్రాంగణంలో సర్వే నెంబర్ 137, మోడంపల్లి గ్రామం, బాలానగర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం
9	ఎగ్జిక్యూటివ్ సారాంశం (తెలుగు & ఇంగ్లీష్) & ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క ముసాయిదా EIA నివేదిక లభించు ప్రదేశము:	

1. కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయం, మహబూబ్ నగర్ జిల్లా
2. రెవెన్యూ డివిజనల్ కార్యాలయం, మహబూబ్ నగర్, మహబూబ్ నగర్ జిల్లా.
3. జనరల్ మేనేజర్ కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, మహబూబ్ నగర్ జిల్లా.
4. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కార్యాలయం, జిల్లా పరిషత్, మహబూబ్ నగర్ జిల్లా.
5. సభ్య కార్యదర్శి కార్యాలయం, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు, పర్యావరణ భవన్, A-3, పారిశ్రామిక వాడ, హైదరాబాద్– 500018.
6. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం, నిసర్గ భవన్, తిమ్మయ్య రోడ్, 7వ డి మెయిన్ రోడ్, శివానగర్, బెంగళూరు, కర్నాటక – 560079.
7. ప్రాంతీయ అధికారి, ఇంటిగ్రేటెడ్ ప్రాంతీయ కార్యాలయం, పర్యావరణ మంత్రిత్వ శాఖ అటవీ మరియు వాతావరణ మార్పు, తెలంగాణ ప్రభుత్వం, 3వ అంతస్తు, అరణ్య భవన్, సైఫాబాద్, హైదరాబాద్.
8. పర్యావరణం అటవీ సైన్స్ & టెక్నాలజీ శాఖ కార్యాలయం, ప్రభుత్వం తెలంగాణ, 4వ అంతస్తు, డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ, సెక్రటేరియట్, హైదరాబాద్.
9. జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ కార్యాలయం, జోనల్ కార్యాలయం, 6–3–1219, బ్లాక్–సి వార్డ్ నెం.91, ఉమా నగర్, నియర్ కంట్రీ క్లబ్, బేగంపేట, హైదరాబాద్–500016.
10. పర్యావరణ అధికారి కార్యాలయం, ప్రాంతీయ కార్యాలయం, 4వ అంతస్తు, స్ఫూర్తి భవన్, హైదరాబాద్ కలెక్టరేట్ కాంప్లెక్స్, లక్డికాపూల్, హైదరాబాద్ – 500004.
11. తహశీల్దార్ కార్యాలయం, బాలానగర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా.
12. గ్రామ పంచాయతీ కార్యాలయం, మోడంపల్లి గ్రామం, బాలానగర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా.
13. ఎగ్జిక్యూటివ్ సారాంశం (తెలుగు & ఇంగ్లీష్) అందుబాటులో ఉండే గ్రామాల గ్రామపంచాయితీ కార్యాలయాలు, మహబూబ్ నగర్ జిల్లా, బాలానగర్ మండలంలోని గ్రామపంచాయితీ కార్యాలయాలు, మోడంపల్లి, కల్లెపల్లి తండా, మోడంపల్లి, అప్పాజిపల్లి, తిమ్మారెడ్డి పల్లి, పెద్దరేపల్లి పొట్లపల్లె ఆగ్రహారం మరియు గౌతాపూర్ గ్రామం బాలానగర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా.

సూచనలు: ప్రతిపాదిత ప్రాజెక్టు ద్వారా ప్రభావితమయ్యే అవకాశం ఉన్న ప్రాజెక్ట్ సైట్/ సైట్లలో ఉన్న బోనఫీడ్ నివాసితులు, పర్యావరణ సమూహాలు మరియు ఇతరులతో సహ అన్ని వ్యక్తుల నుండి నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి 30 రోజుల్లోపు ప్రజల అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరాలు ఆహ్వానించబడతాయి. పైన పేర్కొన్న వారందరూ తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు యొక్క సంతకం చేసిన అధికారికి వ్రాతపూర్వక సూచనలు/ అభ్యంతరాలను సమర్పించవచ్చు మరియు పైన పేర్కొన్న తేదీ, సమయం మరియు వేదికపై బహిరంగ విచారణలో కూడా పాల్గొనవచ్చు.

స్థలం: హైదరాబాద్
తేది: 03–10–2023
సం/– పర్యావరణ అధికారి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్.
DIPR RO No. 7606-PP/CL/Advt/1/2023-24, Dt. 03-10-2023